మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## కేంద్ర ప్రభుత్వ నిధులతో
# పాలమూరును అభివృద్ధి చేస్తా
### మహబూబ్‌నగర్ ఎంపీ, డీకే అరుణ

**అమరచింత, మార్చి 15 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిధులతో పాలమూరుని అభివృద్ధి చేస్తానని మహబూబ్‌నగర్ ఎంపీ, డీకే అరుణ అన్నారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఏడో వార్డులో రెండు లక్షల కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏర్పాటు చేసిన ఎల్ఈడి హై మస్ట్ లైట్లు ఆమె ప్రారంభించారు.

అమరచింతలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ, దేశంలోనే కేంద్ర ప్రభుత్వ నిధులతో అమరచింత పట్టణ అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి 2.0 అమృత్ పథకం ద్వారా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని ఆమె అన్నారు. అలాగే పార్లమెంటులో వెనుకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంటులో మాట్లాడిన డీకే అరుణకు అమరచింత వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఐదు లక్షల జనాభా ఉన్న వాల్మీకి బోయాల కులవృత్తి లేక తీవ్రంగా నష్టపోతున్నారని వాల్మీకులను ఎస్టీ జాబితా చిరకాల వాంఛ తీర్చడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం అమరచింత పట్టణంలోని చత్రపతి విగ్రహం ఏర్పాటు చేయాలని పట్టణ యువకులు పాలమూరు ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేశారు. అలాగే అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పాలమూరు ఎంపీ, డీకే అరుణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మికాంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, మంగ ఆంజనేయులు, క్యామ భాస్కర్, నరాల నారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు, పారుపల్లి సురేష్, మరాఠీ అశోక్ కుమార్, ఒగ్గు రామలింగం మల్లారెడ్డి కురువ హరీష్ వీరితో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మద్దిగట్లలో ఘనంగా
# ఈదమ్మ జాతర మహోత్సవం
- ఈదమ్మ గ్రామదేవతకు బోనాలు సమర్పించిన గ్రామ మహిళలు,బాలికలు
- జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్, నాయకులు కేసిరెడ్డి,కదిరే

మద్దిగట్ల ఈదమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి

**భూత్పూర్,మార్చి 15,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో గడిచిన రెండ్రోజులుగా గ్రామ దేవత ఈదమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలిరోజు గురువారం ఈదమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో రోజు శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు శకటోత్సవం(ఎడ్లబండ్ల ప్రదర్శన) నిర్వహించారు. మూడో రోజైన శనివారం గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు,బాలికలు ఈదమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సంబరాల్లో ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పార్టీ భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్‌తో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మొల్గర నర్సింహ్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, రాంరెడ్డి,సంజీవరెడ్డి,కొండయ్య,లాలూ నాయక్,టీవీ రెడ్డి,కిట్టురెడ్డి,వడ్డె శ్రీనివాసులు,మొల్గర వెంకటేష్.తాటికొండ రవీందర్‌రెడ్డి,కరివెన చెన్నకేశవరెడ్డిలతో పాటు బీజేపీ రాష్ట్ర నాయకుడు కూచుకూళ్ల రవీందర్‌రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో పాటు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వరీ గుట్టపైన తాగునీటి సౌకర్యం : ఎమ్మెల్యే యెన్నెం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త :** కల్వరి గుట్టపైన తాగునీటి సౌకర్యం కల్పిస్తానని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కల్వ గుట్టపైన వచ్చే భక్తులకోసం తాగునీటి కోసం నూతనంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే , కల్వరీ గుట్టపైన తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ట్యాంక్‌ను, సిసి రోడ్డు పనులకు ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. గత సంవత్సరం యంబిసి చర్చిలో సుందరీకరణ పనులు జరిపించినందుకు, వెంటనే స్పందించి, కల్వరీ గుట్టపైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపించినందుకు కల్వరి యంబి చర్చి సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ జాకొబ్, కార్యదర్శి డేవిడ్, క్రిస్టియన్ మైనార్టి పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్ , ఇమ్మానియల్ రాజ్, స్టీఫెన్, టైటస్ రాజేందర్, శ్యాం, కిరణ్, ప్రవీణ్ కుమార్, చిన్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్లకు
# రూ.6వేల కోట్లు

- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లబ్ధి
- 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి
- సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం
- సామాజిక న్యాయం సౌభ్రాతృత్వమే కాంగ్రెస్ ధ్యేయం
- రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూ.6 వేలకోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీ మల్లురవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా మస్జీద్ల ఇమామ్, హఫీజ్, మోజన్‌లను పూలమాలలు శాలువాలతోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమన్యాయం కల్పించాలని లక్ష్యంతో రూ.6వేల కోట్ల రూపాయలను కేటాయించడం గాక మరో రెండు వేల కోట్లను కేటాయించి బ్యాంకుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ 2వ తేదిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతసామరస్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆర్థిక సామాజిక, రాజకీయ న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మల్లు రవి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు క్యాబినెట్‌తో పాటు రాహుల్ గాంధీకి రుణపడి ఉన్నామన్నారు. స్థానికంగా ఏ సమస్యలు వచ్చినా ఎమ్మెల్యేలను సంప్రదించి సమస్యల పరిష్కారానికి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

**జామా మస్జిద్‌కు 50 లక్షలు..**

జూపల్లి కృష్ణారావు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పురాతన జామా మస్జిద్ అభివృద్ధి కోసం సాంస్కృతిక శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ మజీద్‌కు నిధులు కేటాయించాలని కోరగా అందుకు స్పందించి ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం అంటే గంగా, జమున, తహసీబ్ అన్నారు.

సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ చరిత్రను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రేమ సౌభ్రాతుత్వంతో కలిసి మెలిసి హిందూ, ముస్లిం, సిక్కు, ఇసాయి ఉంటేనే సంపూర్ణ భారతమవుతుందన్నారు. సమాజంలోని ప్రజల మధ్య ఐక్యత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. యువత సక్రమ మార్గంలో పయనించాలని జూపల్లి కృష్ణారావు కోరారు. ముస్లింల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ పిల్లలను మంచిగా చదివించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు ప్రతి కుటుంబం కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు కోరారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో ముస్లింల కోసం షాదిఖాన కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్ కోసం నిధులు మంజూరు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, గద్వాల మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత, నాగర్‌కర్నూల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ మత పెద్దలు సాధిక్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, యాకుబ్ బావాజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిరంతర శ్రమతో విద్యను అభ్యసించాలి

**గద్వాల,మార్చి 15 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం ఎర్రవల్లిలోని సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రామీణ ప్రాంతంలోని సీబీఎస్ ఈ పాఠశాలగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. 2009 నుంచి ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలను సాధిస్తున్న ఈ పాఠశాల, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ తమ విద్యాభ్యాసం, యుపిఎస్సీ సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, కలలు కనే ప్రతిఒక్కరూ వాటిని నిజంచేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు,మీలక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని, 10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి, వారి అభివృద్ధికి అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు. అనంతరం గత ఏడాది సిబిఎస్ఈ 10వ తరగతి టాపర్ తల్లిదండ్రులకు కలెక్టర్ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌నరేష్,పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల

వార్షికోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్

## నిడ్జింత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మద్దూర్, మార్చి 15 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండల పరిధిలోని కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా, లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ -మిగతా4లో..

## సహాయక చర్యల పురోగతిపై
# బృందాల వారీగా సమీక్ష

కొనసాగుతున్న సహాయక చర్యలు

డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి మార్చి 15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్షలో సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, అవసరమైన మార్పులను అమలు చేస్తున్నట్లు, సహాయక బృందాల ఉన్నతాధికారులు ప్రతిరోజు టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశాన్ని చేరుకొని సహాయక బృందాలకు చేయవ లసిన పనిపై మార్గనిర్దేశం చేస్తూ, సహా యక బృందాల మధ్య సమన్వయంతో పనులు వేగంగా జరిగేటట్లు చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అత్యాధునిక రోబోటిక్ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. అన్వి సంస్థ అభివృద్ధి చేసిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా, 30 హెచ్‌పి సామర్థ్యం గల పంపుతో అనుసంధానమైన వాక్యూమ్ ట్యాంక్ ఉపయోగించి నీటితో కూడిన బురద మరియు మట్టిని తొలగించనున్నట్లు తెలిపారు. టన్నెల్‌లో 24 గంటలు నిరంతరా యంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ప్రమాదప్రదేశంలో చిక్కుకున్న వారిని,గుర్తించేందుకు అన్ని ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నట్లు వివరించారు. టన్నెల్‌లోని నీటిని తొలగించేందుకు డీవాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, ఆధునిక పరికరాలు రోబోట్లను ఉపయోగించి శరవేగంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు, సహాయక బృందాలు, ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, అవసరమైన మార్పులను అమలు చేస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేయడం కోసం భద్రతా నిపుణుల పర్యవేక్షణలో పనులు కొనసాగిస్తూ, సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా, ఆక్సిజన్ సరఫరా,వైద్యసేవలు,ఆహారం, మంచినీరు వంటిఅవసరాలను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టన్నెల్ లోపల పనిచేసే బృందాల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, అత్యవసర అవస రాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం లిక్విడ్ రింగ్ వ్యాక్యూమ్ పంప్, వాక్యూమ్ ట్యాంక్‌తో కూడిన మిషన్ పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసమీక్ష సమావేశంలో ఆర్మీఅధికారులు పరీక్షత్‌మేహార,సింగరేణి మైండ్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్టీఆర్ఎఫ్‌అధికారులు నిరంజన్, డా.హరీష్,జిఎస్ఐఅధికారులు తప్లియాల్, హైడ్రాధికారులు కడవర్ డ్రాగ్స్ స్క్వాడ్, ర్యాట్ హోల్ మైనర్స్, ఎస్‌డిఆర్ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే అధికారులు అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ బృందాలు

## కన్నుల పండుగగా
# వట్టెం వెంకన్న కళ్యాణోత్సవం
### మార్మోగిన హరినామ స్మరణ

**బిజినేపల్లి,మార్చి 15 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ లక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం నిర్వహించిన స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వ హించారు. ఆలయంలో కళ్యాణ మహోత్సవం బ్రాహ్మణులచే అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మూల మూర్తులకు వేకువ జామున నుంచి ప్రభాత సేవ, అభిషేకాలు తదితర నిత్య పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయం నుంచి భక్తులు మేళతాళ మంగళవాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రో చ్చారణల తో శ్రీనివాస ప్రాంగణంలోని కల్యాణ మండపం వద్దకు ఉత్సవమూర్తులను తోడ్కొని వచ్చారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దారు. సందడి ప్రతాప్‌రెడ్డి, ఉప్పల కృష్ణయ్య దంపతులు శ్రీవారి పక్షాన, దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహా రెడ్డి దంపతులు అమ్మవారి తరపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవస్థాన యగ్నాచార్యులు శ్రీమద్వాదుల శ్రీ మన్నారాయణాచార్యుల మంత్రోచ్చారణ మధ్య కల్యాణ వేదికపై విష్వక్సేన పూజ, పుణ్యహవచనం, కంకణ ధారణ, సూత్రధారణ, తలంబ్రాలతో వెంకన్న కళ్యాణ క్రతువును రమణీయంగా నిర్వహించారు. శ్రీవారి కళ్యాణ ఘట్టాన్ని వీక్షించిన భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ హరినామ స్మరణ మధ్య స్వామివారిని కొలుచుకున్నారు. వట్టెం భజనబృందం ఆధ్వర్యంలో కళాకారుల గీతాలు,భజన ఆహుతులను ఆద్యంతం ఆకర్షించాయి. వేలాది మంది భక్తులు కూర్చొనేందుకు భారీ గ్యాలరీని నిర్మించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్ర మంలో సందడి ప్రతాప్‌రెడ్డి, అనంత నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఉప్పల కృష్ణయ్య, సందడి రాంచంద్రా రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గుబ్బ సత్యనారాయణ, కొర్త చంద్రా రెడ్డి, వడ్ల భాస్కరాచారి, అనంత అశోక్, కృష్ణ భూపాల్, జక్పాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం

## తిరుమల నాథుని
# ఆశ్శీస్సులు అందరిపై ఉండాలి
### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త :** తిరుమల నాథుని ఆశ్శీస్సులు అందరిపై ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని మాదారం గ్రామంలో రాకమకొండపై కొలువైన శ్రీ శ్రీ శ్రీ రాకమకొండ తిరుమలనాథ స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ రాకమకొండ తిరుమలనాథస్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఈ దేవాలయం 500 సంవత్సరాల చరిత్ర కలిగినదని, శ్రీశ్రీశ్రీ తిరుమల నాథుడు స్వయంభూగా వెలసినాడని ఆయన చెప్పారు. హోలీపండుగ నుంచి ప్రతి సంవత్సరం 11రోజులపాటు ఈ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ప్రతి ఒక్కరూ స్వామి వారిని దర్శించుకొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఆయన భక్తులకు వడ్డించి ప్రారంభించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి శేషవ స్త్రం తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, వెంకటయ్య, రఘుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, రాకమయ్య, గోపాల్ రెడ్డి, ఎల్లప్ప, నర్సింహులు, ఆనంద్ రెడ్డి,శేఖర్, కటికె సత్యనారాయణ, శ్రీను, నాగప్ప, ఆలయ కమిటీ అధ్యక్షులు రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

## ముడుమల్ నిలువురాళ్లను సందర్శించిన ఆర్డీవో

ప్రపంచ వారసత్వ హోదా యునెస్కో తాత్కాలిక గుర్తింపు

నేడు ముడుమల్ నిలువురాళ్లను సందర్శించనున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

**కృష్ణ,మార్చి15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కృష్ణా మండల పరిధిలోని ముడుమల్ గ్రామ శివారులో ఉన్న నిలువురాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు లభించడరతో శనివారం నారాయణపేట జిల్లా ఆర్డిఓ రామచందర్ సందర్శించి నిలువురాళ్ల ప్రదేశాన్ని పరిశీలించారు

## డ్రైవింగ్ కోర్స్ ఉచిత శిక్షణ...

**గద్వాల, మార్చి 15 ప్రభాతవార్త :** హెచ్ఎంవీ (హెవీ మోటర్ వాహ నం), ఎల్ఎంవీ (తేలికపాటి మోటార్ వాహనం) డ్రైవింగ్ కోర్స్ శిక్షణ కో సం బి.సి. నిరుద్యోగ యువతీ యు వకుల నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతు ల అభివృద్ధి అధికారి యం.పి. రమే ష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవింగ్ శిక్షణ కాలం 38 రోజు లు ఉంటుందని శిక్ష పూర్తి అయిన తర్వాత అర్హత కలిగిన అభ్యర్థులకు సంబంధిత రవాణా సంస్థ పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని, అభ్యర్థులకు భోజనం, ఉచిత సౌకర్యం కూడా హకీంపేట హైదరాబాద్ లోని టిఎ, జెడ్ఎస్‌టిసి (టిజిఆర్‌టిసి) ద్వారా అందించబడుతుందని తెలిపారు. డ్రైవింగ్ శిక్షణ కోసం 8వ తరగతి ఉత్తీర్ణత కలిగి, 18 నుండి 45 సంవత్సరాల వయసు గలవారు ఎల్ఎంవీ కొరకు, 20 నుంచి 45 సంవత్సరాల వయసు గలవారు హెచ్ఎంవీ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చనీ తెలిపారు. వీటితో పాటు ఆధార్ కార్డు, కుల దృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతం రూ. 2.00 లక్షలు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) లను దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ ని సంబంధిత జిల్లా బి.సి. అభివృద్ధి కార్యాలయానికి ఈ నెల 15 నుండి 31వ తేది సాయంత్రం 5.00 గం. వరకు సమర్పించవలసిందిగా కోరారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవాల్సిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 988594040 అబ్దుల్ హఫీజ్ ను సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**మక్తల్,మార్చి15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ సభ్యుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ శనివారం మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేకనే మాజీ మంత్రి, సూ ర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అకారణంగా సభ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యులపై కక్షపూరిత విధానాన్ని అవలంబిస్తున్నదన్నారు. తక్షణమే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గవినోళ్ల నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మొగులప్ప, రాములు, మాజీ ఎంపిటిసి ఆశిరెడ్డి, నాయకులు జుట్ల శంకర్, బండారి ఆనంద్, ఉమా శంకర్‌గౌడ్, సుధాకర్ రెడ్డి, గుర్లపల్లి అశోక్, గుడిగండ్ల అనిల్, సత్యనారాయణగౌడ్, జయరాం రెడ్డి, శ్రీనివాస్, అమ్రేష్, మిల్లర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

**జీతాలు లేకపోవడంతో భిక్షాటన చేస్తున్న జిపి కార్మికులు**

**కోయిలకొండ,మార్చి15 ప్రభాతవార్త :** పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదిరింటి నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల గ్రామ పంచాయతీ కార్మికులు గత నాలుగైదు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో మండల కేంద్రమైన కోయిలకొండలో బిక్షాటన చేశారు. అనంతరం మండల జిపి కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు పెండింగు లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని ధర్నా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న జిపి కార్మికులకు జీతాలు రాకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రగతిశీల పంచాయతీ కార్మికుల ఉపాధ్యక్షులు ఎదురింటి నరసింహులు అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్చార్జ్ ఎంపీడీవో హరిచంద్ర రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల జిపి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అజ్జు పాషా,నాయకులు గోపాల్, రాందాస్, నర్సింలు, రాజన్న, రాములు, తిరుమలయ్య, కొండన్న, బాలకృష్ణ, రవి, మొగులయ్య, ఇస్మాయిల్, దస్తమ్మ, ఖాదర్ అమ్మ,నీలిరెడ్డి,లక్ష్మమ్మ,భారతమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తున్న జిపి కార్మికులు

## దేశ సమైక్యత కోసమే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

**ఉప్పునుంతల మార్చి 15 ప్రభాతవార్త :** భారతదేశ ఐక్యత, సమగ్రత,లను బలోపేతం చేయడమే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యమని జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల హైస్కూల్ లో ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ కో చైర్మన్ శ్యామల గౌరి ఆధ్వర్యంలో విద్యార్థులు ఏక్ భారత్‌లో భాగమైన తెలంగాణ,హర్యానా రాష్ట్రాలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు భాషా విధానాలపై ఆయా రాష్ట్రాలకు సంబంధించిన వేషధారణలు ధరించి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ హెచ్ఎం మాట్లాడుతూ అన్ని ఉన్నత పాఠశాలల్లో భాషోపాధ్యాయులు తమ విద్యార్థులకు హర్యాన భాషలో రోజువారి ప్రయోగంలో ఉన్న కనీసం 100 పదాలను నేర్పించాలని కోరారు. భారతదేశంలో విభిన్న జాతుల సంస్కృతుల ప్రజల నివసిస్తున్నారని వారందరిలో ఐక్యతను బలపరచడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తుందని ఆయన వివరించారు. జాతీయ సమైక్యత కోసం దేశంలోని అన్ని భాషలను, ప్రాంతాలను గౌరవించుకోవాలని పేర్కొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ద్వారా ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండడం వలన జాతీయవాదం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ ,పోల శ్రీధర్‌కల్పన,పోకలసతీష్, చంద్రశేఖర్ ,శ్యాసుందర్ గౌడ్, అజ్మతుల్లా ,లక్ష్మణ్, శ్రీనివాసులు, గోపి ,మల్లారెడ్డి,విజయ,రాజవర్ధన్ రెడ్డి, వీరోజు రాజు,పద్మావతి ,శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

సమైక్యతను చాటుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## శనేశ్వర స్వామికి తిల, తైలాభిషేక పూజలు

**బిజినేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యే కంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథశాస్త్రి అష్టోత్తర నామాలతో పూజలు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా తిల తైల అభిషేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరి త్యాగోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతికొరకు శనేశ్వరస్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి, జిల్లేడుఆకులతో స్వామి వారినిపూజించారన్నారు. అనంతరం గోన బుద్ధారె డ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చ నలు ప్రత్యేకంగా నిర్వహించారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, ఆలయ కమిటీ సభ్యులు,రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శనేశ్వర స్వామికి తిల,తైలాభిషేక పూజలు చేస్తున్న భక్తులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**బిజినేపల్లి,మార్చి 15 ప్రభాతవార్త :** ఖానాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా విద్యార్థిని జి.జయశ్రీ, ఎంఈవోగా ఎన్.నరేందర్, ప్రధానోపాధ్యాయురాలిగా ఏ.అశ్వితలు వ్యవహరించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో రఘునాథ్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహాలను అందజేసినట్లు హెచ్ఎం దెండి రాజారెడ్డి తెలిపారు. పాలెం స్కూల్ కాంప్లెక్స్ జీహెచ్ఎం సయ్యద్ మొయినుద్దీన్, ఉపాధ్యాయులు వెంకట నరసమ్మ, సునీత ప్రతాప్, శ్రీనివాసులు, శాంత, కిరణ్మయి, అరుణకుమారి, స్నేహలత, అమ్మ ఆదర్శ కమిటి చైర్‌పర్సన్ కిష్టమ్మలు ఉన్నారు.

ఖానాపూర్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

# ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మెదస్సు బోధన : కలెక్టర్ సంతోష్

**గద్వాల, మార్చి 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు బోధనను మరింత ప్రభావంతంగా తీర్చిదిద్దాలి ఎఐ వినియోగం ద్వారా బోధనను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం ఎర్రవల్లి మండలంలోని కొండేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ ఏఎక్స్ ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఎఐ ఆధారిత బోధన పద్ధతులను వీక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసాన్ని ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా మార్చేందుకు ఎఐ కీలకంగా సహకరిస్తుందని అన్నారు. విద్యార్థుల స్థాయిని అంచనా వేసి, వారికి అనుకూలమైన అభ్యాస విధానాలను రూపొందించి, బోధనను మరింత ప్రభావవంతంగా చేస్తుందని పేర్కొన్నారు. 26 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఎఐ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యాపరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు.పాఠశాలల్లో కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పూర్తి స్థాయి ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంఈఓ అమీర్ పాష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిల్లా కోఆర్డినేటర్ ఎస్తర్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొండేర్ పాఠశాలలో కృత్రిమ మేధ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

## రాజ్యాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్తు

**గద్వాల, మార్చి 15 ప్రభాతవార్త :** దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశం గొప్ప సంచలనమని, అంబేద్కర్ కలలు నిజం చేయడానికి ముందుకు వచ్చిన రాజనీతిజ్ఞుడు కాన్షీరామ్ అని గద్వాల జిల్లా అఖిల పక్ష నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన రాజ్య సమితి, ప్రజా సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాన్షీరామ్ జయంతి వేడుకలలో సీనియర్ బహుజన ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు ధరూర్ రవి, ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్, అతికూర్ రహిమన్ లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని పాలించడమే లక్ష్యంగా రాజ్యాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేసిన కాన్షీరామ్ ఆయన మరణించిన ఆయన ఆశయం మరణించలేదన్నారు. సమాజంలో 85 శాతంగా ఉన్న బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం దక్కాలనే సిద్ధాంత భూమికలో ఉత్తరప్రదేశ్లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన గొప్ప వ్యూహకర్త కాన్సీరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్, కొళ్ల ఉస్సేన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్, అతికూర్ రహిమన్, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్, కొళ్ల ఉస్సేన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పేర్ సుభాన్, అంగడి బసవరాజు, టిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య, టవర్ మక్బూల్, కృష్ణ, నాగన్న, దామోదర్ రహిమతుల, దానయ్య, బహజన రాజ్య సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

కాన్షిరాం కు నివాళులు అర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

## రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెసుకు బుద్ధి చెప్పండి

**ఆత్మకూరు,మార్చి15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వ పుట్టలను తిప్పి కొడతారని ఉద్దేశంతో బిఆర్ఎస్ శాసనస భ్యులు జగదీష్ రెడ్డిని అకారణంగా సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆత్మకూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ,బంగారు శ్రీనివాసులు ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికు మార్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అంటూ కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతుందని గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క గ్రామంలో కూడా 100 శాతం రుణమాఫీ కాకపోవడం రేవం త్ రెడ్డి పాలకవర్గానికి చేత కానితనంగా వారు అభివర్ణించారు. ప్రజ లకు కల్లబొల్లి మాటలు చెబుతూ రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి సమయం సరిపోతుంది కానీ ప్రజలకు పాలన అందించే విషయంలో ఘోరంగా విఫలమయ్యారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అంతేకాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కడం తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరేశలింగం, బంగారు శ్రీనివాసులు, కొత్తబోయే శేఖర్, మండల రామకృష్ణ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి : సిపిఎం నాయకులు

**ఆత్మకూరు, మార్చి 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ నాయకులు ఎస్.రాజు ఆత్మకూరు మండల నాయకులు భారతీయుడు తదితరులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలతో పాటుగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు నిర్మించేందుకు గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తక్షణమే కార్డులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని వారి విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని ఇంధిరానగర్ తదితర కాలనీలలో సిపిఎం నాయకులు ప్రజా సమస్యలపై విస్తృతంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఆత్మకూరు మండలంలో బిలో పవర్ టి లైన్ కింద ఉన్న వారిని తక్షణమే గుర్తించి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేసి పేదలకు అండగా నిలవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అజయ్, సాయిలీల ,తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులోని ఇంధిరానగర్

కాలనీలో సర్వే నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

### చలో పార్లమెంటును... జయప్రదం చేయండి

# సీఐటీయూ సంఘం పిలుపు

**గద్వాల, మార్చి 15 ప్రభాతవార్త :** రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్చి 24న జరిగే చలో పార్లమెంటును జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం, జిల్లా అధ్యక్షుడు మశపోగు వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో డీసీఎం ఆటో కార్మికులతో కలిసి చలో పార్లమెంట్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహనాల చట్టానికి చేసిన సవరణల వల్ల రవాణా రంగా ఉనికికే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. రవాణా రంగ కార్మికులు ఇరవై నాలుగు గంటలు రోడ్లపై వాహనాలు నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారికి కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, సామాజిక సంక్షేమ చట్టం వంటివి ఏమీ అందుబాటులో లేవని అన్నారు. ఈ మధ్యకాలంలో రవాణా రంగ కార్మికులపై విపరీతంగా దాడులు పెరిగాయని అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి విద్య వైద్యం ఖర్చులు భరించలేనంతగా మారాయని, కార్మికులు పొద్దున్నుంచి రాత్రి వరకు కష్టపడే పని చేసిన కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగాన్ని కాపాడుకోవడానికి కార్మిక సంక్షేమం భారీగా పెరిగిన పెనాల్టీలు తగ్గింపు ఆత్మ గౌరవంతో విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని, ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రవాణా రంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా 2025 మార్చి 24న చలో పార్లమెంటరీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమానికి రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎం ఆటో కార్మికులు మహేష్, హరిబాబు, గోపాల్ కృష్ణ, నిజాముద్దీన్, హనీఫ్ తిరుమల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చలో పార్లమెంట్ పోస్టర్ ను విడుదల చేస్తున్న సిఐటియు సంఘం నాయకులు

## స్వామినీ దర్శించుకున్న బ్యాంకు అధికారి

స్వామివారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకం అందజేత

**మల్దకల్ మార్చి 15 ప్రభాతవార్త :** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రమేష్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలుకుతూ దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గంగాధరం తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలకపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి అతని స్నేహితులు అతని కుటుంబానికి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని అనంతసాగర్ చెందిన అతినారపు శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని బీసీ హాస్టల్లో చదువుతున్నప్పుడు ఉన్న స్నేహ బృందం మృతుని కుటుంబానికి మేమున్నామంటూ రూ. 40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో నరసింహగౌడ్, బాలరాజు, మొగులాలు, శ్రీనివాసులు, రవి తదితరులు ఉన్నారు.

## ఫిల్టర్ ఇసుకను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

ఫిల్టర్ ఇసుకను సీజ్ చేస్తున్న పోలీసులు

**ఖిల్లాఘణపురం, మార్చి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రుక్కనపల్లి గ్రామానికి చెందిన కేతావత్ సంతోష్, నక్క నరేష్ ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఇసుకను ఫిల్టర్ చేసి దొంతికుంట తండాలో డంపు చేసినట్లు సమాచారం అందడంతో స్థానిక తహశీల్దార్ సుగుణకు సమాచారం తెలియజేశామని ఇసుకను విచ్చేసి నిందితులను తహశీల్దార్ ముందర బైండోవర్ చేయడం జరిగిందని ఘణపురం ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## చిరుత దాడిలో బర్రెపోతు మృతి

**భయాందోళనలో రైతులు**

**ధన్వాడ, మార్చి 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో చెట్టుకింది కథలప్ప వ్యవసాయ క్షేత్రం దగ్గర బర్రె పోతుపై చిరుతదాడిచేసింది.దీనితో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పిడిఎస్‌యూ నాయకుల వినతి

వినతి పత్రం అందిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

**నారాయణపేట టౌన్,మార్చి15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు స్కూల్ టైంకి అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం పిడిఎస్‌యు నాయకుల ఆధ్వర్యంలో జిల్లా డిపో మేనేజర్ లావణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా ఉపా ధ్యక్షులు గౌస్ మాట్లాడుతూ విద్యార్థులపై చదువులు చదువుకోవ డం కోసం వివిధ గ్రామాల నుండి వేల మంది విద్యార్థులు వస్తు న్నారు అన్నారు. ఆర్టీ

## ఘనంగా కాన్సీరామ్ 91వ జయంతి

**ఇటిక్యాల, మార్చి 15 ప్రభాతవార్త :** రాజ్యాధికారమే లక్ష్యంగా బిఎస్పీ పార్టీ కార్యకర్తలు పనిచే యాలని జిల్లా అధ్యక్షులు రాంబాబు సూచించారు. శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత కాన్సిరాం 91వ జయంతిని ఘనంగా నిర్వహిస్తూ ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులైన చత్రపతి మహారాజ్, సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్‌ల ఆశయాలను నెరవేర్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ అని గుర్తు చేశారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన సోషల్ ఇంజనీరింగ్, రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షిరాం అని ఆయన సేవలను కొనియాడారు. దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారని ఆయన ఆశాయాలను ఓటు హక్కుతో సాధించాలని కార్యకర్తలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు మణి కుమార్, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు, సీనియర్ నాయకులు బొజ్జన్న, బుచ్చన్న, నాగరాజు, ధర్మవరం రాముడు, శాంతి రాజు, రామరావు, జయన్న, తిమ్మరుసు, నిరంజన్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## శేరుపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**-మూడు ట్రావెల్స్ బస్సులు పరస్పరం ఢీ : పాక్షిక ధ్వంసం**

**భూత్పూర్,మార్చి 15,ప్రభాతవార్త :** శనివారం తెల్లవారు జామున భూత్పూర్‌కు సమీపంలోని శేరుపల్లి(బి) జాతీయ రహదారి-44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పరస్పరం ఢీకొనగా మూడు బస్సులు పాక్షికంగా ధ్వంసమయ్యాయి.కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సును వెనకవైపు నుంచి వేరొక బస్సు ఢీకొట్టగా వెనకవైపు వస్తున్న బస్సు ముందు భాగం అద్దాలతో పాటు పాక్షికంగా ధ్వంసమైంది.ఇదే క్రమంలో ఇంకో బస్సు కూడా ఇదేరకంగా ఢీకొనడంతో బస్సు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయని భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ తెలిపారు.బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని,స్వల్పపాటి గాయాలతో సురక్షితంగా ఉన్నారని సీఐ పేర్కొన్నారు.ఈ మేరకు స్టేషన్ ఎస్ఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు.

## విద్యాబోధనలో సాంకేతిక విప్లవం

**(ఏఐ) కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి**

**తెలకపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా విద్యాబోధన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌లో సెలక్ట్ అయిన ప్రాథమిక పాఠశాల ఆలేరు యందు ఏఐ ల్యాబ్‌ను శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అమృతమ్మ ప్రారంభించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదివే విద్యార్థులకు సాంకేతికతను దగ్గర చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ద్వారా విద్యాబోధనలో చదువులో వెనుకబడిన విద్యార్థులంతా ప్రతి రోజూ బడికి హాజరై చక్కగా కృత్రిమ మేధ సహకారంతో సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.బాలయ్య, హైస్కూల్ ఉపాధ్యాయులు బచ్చన్న సత్యనారాయణ, యాక్టివ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, సిఆర్పి శ్యాంసుందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భవిష్యత్తు అంతా కృత్రిమ మేదదే

**చిన్నచింతకుంట,మార్చి15 ప్రభాతవార్త:**భవిష్యత్ అంతా కృతిమమేధదే, విద్యార్థులందరు తెలుగు, గణితం పాఠ్యంశాలను చక్కగా అర్థం చేసుకుంటు విద్యాభివృద్ధిలో ముందంజ వేయాలని చిన్న చింతకుంట పాఠశాల కాంప్లెక్స్ జిహెచ్ఎం మాధవి కోరారు. శనివారం మండలంలోని ఉంద్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్స్ ఏఎన్స్ఎల్ (ఏఐ )ల్యాబ్‌ను ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో కృతిమ మేధ కూడిన కంప్యూటర్ భోదన చేయడం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయించి పేద విద్యార్థుల భవిష్యత్ కు మంచి మార్గాన్ని చూపించిందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉంద్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉంద్యాల పిఎస్ హెచ్ఎం ఉదయ భాస్కర్, ఎఎపిసి చైర్మన్ వసంత, పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, తిరుపతమ్మ, స్వర్ణలత, శివాని, సిఆర్‌పి ప్రవీణ్ విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యాభిమానులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మద్దూర్, మార్చి 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రాల్లో శనివారం భాష్యం గ్రామర్ స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. కలెక్టర్‌గా విద్యాశ్రీ, డీఈవోగా జయశ్రీ, ఎంఈఓగా శృతి, మేనేజింగ్ డైరెక్టర్‌గా వంశీ తేజ, కరస్పాండెంట్‌గా అక్షర, ప్రిన్సిపల్‌గా నివేదిత, వైస్ ప్రిన్సిపాల్‌గా రిషివాణి, హరి, శివాని ఇరువురు ఉపాధ్యాయులుగా విద్యను బోధిస్తూ ఆకర్షణీయంగా ఉన్నారు. తమతోటి విద్యార్థులకు విద్యను సంపూర్ణంగా వివరించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందని కరస్పాండెంట్ పి. కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ మరియు తోటి ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

**వనపర్తి, మార్చి 15 ప్రభాతవార్త:** వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారులు ఎక్కడైనా ఏవైనా వస్తువులు కొనేటప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు, ఎక్స్ పైరీ డేట్ వంటివి జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆన్లైన్ వేదికగా చాలా మోసాలు జరుగుతున్నాయని, ఒకవేళ వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసి మోసపోయినట్లయితే ఆన్లైన్ ద్వారానే వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చునని తెలిపారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డీటీలు, ఇతర అధికారులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యవర్ కాన్షీరాం సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 15 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా మంతటి ఎక్స్ రోడ్ దగ్గర జిల్లా స్వేరోస్ నాయకుల ఆధ్వర్యంలో మన్యవర్ కాన్షీరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్ కాన్షీరాం చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యవర్ కాన్షిరాం సేవలు మరువలేనీవని, ఆయన పేద వర్గాల్లో నింపిన చైతన్యం వల్లే బహుజన కులాలకు విముక్తి లభించిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మన్యవర్ కాన్షీరాం సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ మిద్ద ధర్మరాజు, మబ్బు రాము, కోశాధికారి బొల్లె రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శేఖర్, మద్దల బండ, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, రాము, ఆనంద్, రామస్వామి, సురేష్, చింటూ, కాశయ్య, స్వేరోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టాలీ విత్ జిఎస్టి అంశముపై 40 గంటల సర్టిఫికెట్ కోర్సు

***జడ్చర్ల, మార్చి 15 ప్రభాతవార్త :*** డాక్టర్ బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ స్కిల్స్,నాలెడ్జ్ సెంటర్, వాణిజ్య శాస్త్ర విభాగము వారి ఉమ్మడి సహకారంతో టాలీ విత్ జిఎస్టి అనే అంశంపై 40 గంటల సర్టిఫికెట్ కోర్సును నిర్వహించారు. ఈ కోర్సు మహేంద్ర టెక్ సంస్థ, నాంది ఫౌండేషన్ వారి సంయుక్త సహకారంతో తృతీయ సంవత్సరం చదువుతున్న వాణిజ్య శాస్త్ర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కోర్సుకి 60 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అంతిమంగా విద్యార్థులందరూ అకౌంటింగ్ వ్యవహారాలను టాలీ సాఫ్ట్‌వేర్ జీఎస్టీ ఉపయోగించి నమోదు చేసే ప్రక్రియను కంప్యూటర్ల సహాయంతో అధ్యయనం చేశారు. ఈ శిక్షణకు ఫణి తేజ్ ట్రైనర్‌గా వ్యవహరించారు. అంతిమ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపల్ డా.జి సుకన్య బహుకరించారు. మహేంద్ర టెక్ వారు ఇద్దరు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు షీల్డ్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న నిర్విఘ్న, లక్ష్మి ప్రసన్న అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు విశేష బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జి. సుకన్య విద్యార్థులందరినీ అభినందించారు. కళాశాల ఏర్పాటు చేస్తున్న వివిధ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విరివిగా ఉపయోగించుకోవాలని భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశకులుగా తమ జీవిత గమ్యాన్ని మలుచుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి టీఎస్ కేసి కోఆర్డినేటర్ డా. బి.నాగలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.నర్మద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎండి సులేమాన్, టీఎస్ కేసి మెంటల్ వీర ప్రతాప్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ విధులపై రాష్ట్ర విత్తనం చెల్లదు

తిప్పడం పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎంపీడీకే అరుణమ్మ

**ఆత్మకూరు, మార్చి 15 ప్రభాతవార్త :** గత శాసనసభ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీనాలను అమలు చేయకపోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి నిధులపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చేస్తే చూస్తూ ఊరుకోబోమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండలంలోని గోపన్నపేట, తుప్పడం పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం పార్టీ జెండావిష్కరణగాంచారు. తిప్పడం పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధుల చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన అనంతరం ఎంపీడీకే అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఈ విషయాన్ని గ్రామీణ ప్రజలకు విపులంగా వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టంకటే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె సూచించారు. గత సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైనేజీలు, సిసి రోడ్డు నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మాత్రం ఏమాత్రం నిధులు విడుదల చేయకపోగా పనులను ప్రారంభించే విషయంలో అడ్డంకులు సూచించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. అంతకుముందుగా ఆత్మకూరు ఉమ్మడి మండలంలోని గోపన్నపేట గ్రామంలో బిజెపి జెండావిష్కరణ అనంతరం కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలు ఎంపీడీకే అరుణమ్మ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మికాంత్ రెడ్డి, కంబాలపురం రాము నారాయణపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సత్య యాదవ్ , మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు రేచింతల శ్రీనివాసులు, ఆత్మకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్ , భూపాల్ యాదవ్, స్థానిక నాయకులు తంబలి వెంకటేష్ ,తంబలి విజయ్ ,మణి వర్ధన్‌రెడ్డి,ఎల్లన్న,రాజు,ఆనంద్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి: రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్**

**వనపర్తి క్రైమ్, మార్చి 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాల ఫీజు రియాంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి.కిరణ్ మాట్లాడుతూ కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 నిధులు,కేంద్ర బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలని చెబుతుంది.కానీ దానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదన్నారు. గత బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించిందన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ లో ఉన్నటువంటి రూ.4300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్లను విడుదల చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలకు, గురుకులాల సొంత భవనాలకు తగిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని అన్నారు. కానీ 15 శాతం నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు చెప్పుకుందాం అంటే విద్యాశాఖ మంత్రి లేక సంవత్సరం కాలం గడుస్తుందన్నారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ రాక ప్రైవేటు అధ్యాపకులు రోడ్ల పాలు అవుతున్నారని, ప్రైవేటు కళాశాలలు మూసివేస్తున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్ రాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. కావున ప్రభుత్వం ఈ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం బడ్జెట్ కేటాయించాలన్నారు. లేనియేడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, మోహన్, ఆంజనేయులు, రాజవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు కుట్టి జీవించే వారిపై మున్సిపల్ అధికారుల ప్రతాపం

**సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ**

షెడ్డులను తొలగించవద్దని మున్సిపల్ అధికారులను వేడుకుంటున్న సిపిఐ నాయకులు

**వనపర్తి క్రైమ్, మార్చి 15 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట షెడ్లు నిర్మించుకొని చెప్పులు కుట్టి జీవించే చర్మకారులపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది ప్రతాపం చూపించడం ఆపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద, మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన చర్మకారుల షెడ్డును, తొలగించిన బండలను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో డ్రైనేజీలను ఆక్రమించి కొందరు నిర్మించిన మెట్లను, బ్లాక్ అయిన డ్రైనేజీని పరిశీలించి ఆయన మాట్లాడారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భారీ డ్రైనేజీపై చెప్పులు కుట్టే దళితులు 40 ఏళ్ల నుండి తడకల షెడ్డు వేసుకొని చెప్పులు కుట్టి జీవనం కొనసాగిస్తున్నారు. డ్రైనేజీ మురుగు తీసేందుకు షెడ్లు అడ్డంగా ఉన్నాయనే నెపంతో సానిటరీ ఇన్స్పెక్టర్ వాటిని తీయించాలని సిబ్బందిని పురమాయిస్తున్నారన్నారు. శనివారం మున్సిపల్ సిబ్బంది ఒక షెడ్డును బండలను ధ్వంసం చేశారన్నారు. షెడ్లను తొలగించకుండానే డ్రైనేజీని శుభ్రం చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా చెప్పులు కుట్టే దళితులను అక్కడి నుంచి పంపేయాలన్న దురుద్దేశమే అధికారులలో కనిపిస్తోందన్నారు. షెడ్లను తొలగిస్తే చెప్పులు కుట్టే దళితుల బతుకులు రోడ్డున పడతాయన్నారు. అంబేద్కర్ చౌక్ రోడ్డు, రాజు చౌక్, కొత్త బస్టాండ్, జూనియర్ కాలేజ్ రోడ్డు, వివేకానంద చౌరస్తా తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన పెద్ద పెద్ద ఇల్లు షాపులు నిర్మించుకున్న వారు డ్రైనేజీలను ఆక్రమించి మెట్లు నిర్మించారన్నారు. డ్రైనేజీలపై నిర్మించిన మెట్లను తొలగించమని మున్సిపల్ అధికారులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. డ్రైనేజీలపై మెట్లు నిర్మించడంతో చెత్త చెదారం డ్రైనేజీల్లో పేరుకుపోయి రోడ్లపై వెళ్లే వారికి కంపు కొడుతుందన్నారు. డ్రైనేజీలు ఆక్రమించి మెట్లు నిర్మించిన వారు సంపన్నులు కావడంతో మెట్లు తీయమని అడిగే ధైర్యం మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్లు చేయడం లేదన్నారు. చెప్పులు కుట్టేవారు పేదవారు కావడంతో డ్రైనేజీపై షెడ్డు తీయమని వేధిస్తున్నారని విమర్శించారు. ముందుగా డ్రైనేజీలపై నిర్మించిన సంపన్నుల ఇండ్లు, షాపుల మెట్లను తొలగించి, తర్వాత మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద చెప్పులు కుట్టే వారి షెడ్ల వద్దగల డ్రైనేజీ జోలికి రావాలన్నారు. అంతవరకు దళితుల షెడ్లు తీయమని కోరే నైతికత సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ అధికారులకు లేదన్నారు. దౌర్జన్యంగా షెడ్లను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో వివిధ ఆందోళన రూపాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సిపిఐ నేత చిన్న కురుమన్న, చెప్పులు కుట్టే కార్మికులు శాంతయ్య, వెంకటేశ్వర్లు, నజీర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలి : డిఈఓ

ప్రదర్శనలను వివరిస్తున్న విద్యార్థులు

**బిజినేపల్లి,మార్చి15 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు బంగారు కలలు కనాలని,వాటిని సాకారం చేసుకునేందుకు ప్రయత్నించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్ అన్నారు.పాలెం శ్రీ గాయత్రి హైస్కూల్లో శనివారం విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని డిఈఓ ప్రారంభించారు. సరస్వతీ మాత చిత్రపటానికి పూజల అనంతరం వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా 135 రకాల నైపుణ్యాలను కనబరిచారు. డిఈఓ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్నమైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం వస్తుంద ్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రతిబింబించేలా నిర్వ హించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి సైంటిస్టులుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రమే మూల మని చెప్పారు. రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డా. గోపాల్ మాట్లాడుతూ ఒక ప్రాంతం సైన్స్, టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధిగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఆవిష్కరణల ద్వారానే శారీరక శ్రమను తగ్గించొచ్చని పేర్కొన్నారు. మనం చేసే ప్రతి పనిలోనూ సైన్స్ దాగి ఉంటుందని, సమాజానికి అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడం ద్వారా పేదవారికి సేవ చేసినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రఘునాథ శర్మ, భాస్కర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ మాస్టర్ మైనొద్దిన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు దాడి సురేందర్, పాఠశాల కరస్పాండెంట్ ముస్తాక్ అహ్మద్, ప్రిన్సిపల్ రఫీ అహ్మద్, ఉపాధ్యాయులు స్వాతి, రాజు, మాధురి, రంజిత, జిలాని, మునిరా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**మితిమీరిన వైద్యం చేయరాదని వార్నింగ్ ఇచ్చిన డిఎంహెచ్ఓ**

పట్టణంలో ప్రైవేట్ హాస్పటల్‌ను తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ బృందం

**పెబ్బేరు,మార్చి15 ప్రభాతవార్త:**పెబ్బేరు మున్సిపల్‌లో శనివారం రోజు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు ప్రైవేట్ ఆస్పత్రిలను తనిఖీ చేసి మాట్లాడుతూ పట్టణంలోని ఆర్ఎంపిలు, పిఎంపీలు నిర్వహిస్తున్న 12 ప్రథమ చికిత్స కేంద్రాలు మితిమీరిన వైద్యం చేయరాదని వారికి వార్నింగ్ ఇవ్వడం జరిగింది. పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలలో తొందర్లోనే పోలీస్ ప్రొటెక్షన్ పెట్టుకుని తనిఖీలు చేపడతామని తెలియజేశారు.నాలుగు ప్రైవేట్ హాస్పిటల్లో,మూడు ల్యాబ్లు తనిఖీ చేశారు. ఒక హాస్పిటల్లో డాక్టర్ లేకుండా స్కానింగ్ ఉపయోగించడం వలన దానిని సిజ్ చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ తెలియజేశారు. మళ్లీ త్వరలోనే తనిఖీలు చేసినప్పుడు మితిమీరిన వైద్యం అందించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆల్లె శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం రద్దిగా ఉండే హాస్పిటల్స్, డాక్టర్లు లేకపోవడం, జనాలు లేకపోవడం కొసమెరుపు డాక్టర్లకు ముందే సమాచారం అందిందా. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బండరు శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## నేడు గుండాల ఏకలవ్యలో ప్రవేశ పరీక్ష

**వెల్దండ, మార్చి 15 ప్రభాతవార్త:**వెల్దండ మండల

# హోలీ వేడుకల్లో అంగన్‌వాడీ గుడ్లపై విచారణ

◆ వార్త కథనానికి స్పందన ◆ విచారణ చేపట్టిన అంగన్వాడి అధికారులు

రికార్డులు పరిశీలిస్తున్న అంగన్వాడి అధికారులు

వార్త ఎఫెక్ట్

**వీపనగండ్ల, మార్చి 15 ప్రభాతవార్త :** హోలీ కేరింతలలో అంగన్వాడి గుడ్లు అనే వార్త శనివారం వార్త దినపత్రికలో ప్రచురితమైనటువంటి విషయము పాఠకులకు తెలిసింది అయితే అంగన్వాడీ గుడ్లను కిరాణం కొట్టు ద్వారా బయటకి అమ్ముకుంటున్నట్లు తెలిసింది అనే విషయంపై వచ్చినటువంటి వార్తను అంగన్వాడి ఇన్చార్జి సి.డి.పి.ఓ .బాలిస్వరి, వీపనగండ్ల సూపర్వైజర్ లక్ష్మినారాయణమ్మ శనివారం విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా అంగన్వాడి 5 సెంటర్లలో ప్రభుత్వం నుంచి అందుతున్న గుడ్లు, ఇతర పౌష్టికాహారానికి సంబంధించినటువంటి వస్తువులు రికార్డులో సరిగా ఉన్నాయా వాటికి సంబంధించిన బాధితులు ఎవరైతే ఉన్నారో వారికి అందుతున్నాయా అనే అంశాన్ని రికార్డుల ద్వారా పరిశీలించినట్లు వారు తెలిపారు. అయితే ఈ అంశాన్ని గూర్చి పిల్లల తల్లిదండ్రులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి విచారించనున్నట్లు వారు తెలిపారు. అయితే అంగన్వాడి కేంద్రాల నుండి ఒక కిరాణం కొట్టు సంబంధించినటువంటి వ్యక్తికి చిన్న పిల్లవాడు ఉండడంవల్ల టి.హెచ్.ఆర్ .(టేకామ్ రేషన్) ద్వారా ప్రతి ఇంటికి గుడ్లు పౌష్టికాహారం సప్లై చేయడం జరుగుతుందని అంగన్వాడి ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతి ఇంటిలో పిల్లలు, గర్భిణీలు ఉన్నవారికి ఇవి సప్లై చేస్తున్నామని అంగన్వాడి ఉపాధ్యాయులు తెలిపారు. ఆ విధంగా సప్లై చేసినటువంటి వ్యక్తికి కిరాణా దుకాణం ఉండడం వల్ల అక్కడి నుండి ఎవరో సంబంధించిన వ్యక్తి ఆ గుడ్డును కొనుగోలు చేసి తీసుకపోవడం వల్ల సమస్య ఏర్పడిందని అంగన్వాడి ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతినెల ఈ రకంగా ఆరు నుండి జీరో వరకు వయసు కలిగినటువంటి చిన్నపిల్లలకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం గుడ్లు ఇవ్వడం జరుగుతుందని బయట వారు అమ్ముకోవడం వల్ల తమకు చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పిల్లల తల్లిదండ్రులకు గర్భిణీలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఐదు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన ఉపాధ్యాయులకుగాని ఆయాలకుగాని ఎలాంటి సంబంధం లేదని, విచారణకు వచ్చిన అధికారులకు తెలిపారు.

## వీరమనాయిని చెరువుకు సాగునీరందించాలి

### సిపిఎం గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్

చెరువును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**కొల్లాపూర్ మార్చి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని యన్మన్ బెట్ల గ్రామంలో ఉన్న వీరమనాయిని చెరువును కృష్ణా జల్లాలతో నింపాలని సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్ మాట్లాడుతూ కూతవేటు దూరంలో సింగోటం రిజర్వాయర్ నీటితో నిండుకుండలా దర్శనమిస్తున్న, మూడు కిలోమీటర్ల దూరంలో యన్మన్ బెట్ల గ్రామంలో ఉన్న వీరమనాయిని చెరువుకు సాగునీరు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ చెరువుకు సాగునీరు అందిస్తే, సుమారు 500 ఎకరాల వరకు రైతులు పంటలు పండించుకునే అవకాశం ఉందని, అట్లాగే గ్రామంలో ఉన్న సుమారు 300 మత్స్యకార కుటుంబాలు చేపల వేట చేస్తూ జీవనం కొనసాగించవచ్చని, చెరువు పక్కనే ఉన్న చింతలపల్లి, నరసింహపురం గ్రామాలతో కలిపితే మొత్తం సుమారు 3 వేల ఎకరాల వరకు పంటలు పండించుకోవచ్చని అన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది పాలకులు మారినా, ఏ నాయకుడు వచ్చిన రైతులతో ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుకున్నారు తప్ప ఈ చెరువుకు సాగునీరు అందించి రైతుల కష్టాలు కడతేర్చుదాం అనే ఆలోచన ఏ నాయకునికి లేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి వీరమనాయిని చెరువుకు సాగునీరు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కురుమయ్య గౌడ్, భాష, కృష్ణయ్య పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

### పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** మహిళలు,యువ తులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహ హింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్తాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నారాయణపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నారాయణ, హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

**కల్వకుర్తి, మార్చి 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లకు మీటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయాలని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ బస్వలింగంకు శనివారం డబల్ బెడ్‌రూం సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. గత నెల 12న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇండ్ల పట్టాలిచ్చి లబ్ధిదారులకు ఇల్లు అప్పచెప్పారని, అదే సమయంలో 4 రోజుల్లో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈకి సొంతంగా రూ.4 లక్షలు ఇస్తానని చెప్పినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయలేదని, రూ.28 లక్షలు విద్యుత్ కోసం మంజూరైనప్పటికీ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆన్‌లైన్ కావడం లేదని అధికారులు తెలుపుతున్నారని లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. డబల్ బెడ్‌రూమ్ ల వద్ద మౌళిక వసతులు కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, బ్లాకుల పైకి వాటర్ సప్లై కోసం పైపులు వేసి వాటికి క్లాంపులు బిగించలేదని దానివల్ల పైపులు విరిగిపోతున్నాయాన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు కూడా నిర్మించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, బాలకృష్ణ, సుభాన్, గడ్డంకృష్ణ, వినయ్, లలిత, యాదగిరి, ఆచారి, వెంకటేష్ పాల్గొన్నారు.

### నిజ్జింత పాఠశాలను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయోపార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్‌ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమై ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి, ఎంపీడీఓను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్, విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్, శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం

◆ బ్రహ్మోత్సవాలతో కోలాహలంగా మామిళ్ళపల్లి

◆ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉప్పునుంతల, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన ఉత్సవాలతో గ్రామం కోలాహలంగా మారింది. అర్ధరాత్రి తర్వాత అశేష జన వాహిని మధ్య వైభవంగా రథోత్సవం జరిగింది. అంతకుముందు చిరంజీవులు రోహిణీ, కృతిక, ఋషి,మధుర మీనాక్షిలచే భరత నాట్యం, రాత్రి 8 గం.లకు ఆది చింతల మునిరంగస్వామి నాటకం శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి చే నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్ కళాకారులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, బుధగం శ్రీనివాస్ గౌడ్, చెవ్వ కృష్ణయ్య పాల్గొన్నారు. శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలతో గ్రామం కోలాహలంగా మారింది. గురువారం స్వామివారి కల్యాణోత్సవం, శుక్రవారం రాత్రి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. రథోత్సవ కార్యక్రమం తిలకించేందుకు సమీప గ్రామాలైన లక్ష్మాపూర్, పెద్దాపూర్, సదగోడు, దాసర్లపల్లి, మర్రి పల్లి భక్తులతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దీప్పోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు నిత్య హోమాలు, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణములు, రాత్రి 7 అశ్వవాహన సేవ, దోపోత్సవము ఘనంగా నిర్వహించారు.

**ట్రాక్టర్ రివర్స్ పోటీలు..**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ వారి ఆర్థిక సహకారంతో విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

**నేడు అంతరాష్ట్ర వృషభరాజుల బండలాగుడు పోటీలు**

ఆదివారం అంతర్రాష్ట్ర వృషభ రాజుల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్‌గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, బుధగం శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య పేర్కొన్నారు.

మామిళ్ళపల్లి ఆలయ ప్రాంగణంలో ఘనంగా రథోత్సవం

# 13 పాఠశాలల్లో ఏఐ తరగతులకు శ్రీకారం

◆ విద్యార్థుల పాలిట వరం

◆ అదనపు కలెక్టర్ పి.అమరేందర్

◆ విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన శైలిని మెరుగుపడుతుంది: డీఈఓ రమేష్ కుమార్

ఏఐ తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 15 ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వరంగా మారనుందని నాగర్‌కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.అమరేందర్ అన్నారు. శనివారం తాడూర్ మండలంలోని ఐతోల్ ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను డిఇఓ రమేష్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పి.అమరేందర్ ప్రారంభించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్‌గా నిర్వహించ టానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ అందుకు తగినట్లు అభ్యాసన కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్‌లో అదనపు కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను ప్రారంభించారు. తాడూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతోలు, ప్రాథమిక పాఠశాల మేడిపూర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారన్నారు. ఏఐ ఆధారిత బోధనలో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపిస్తామన్నారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓలు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని అదనపు కలెక్టర్ పి.అమరేందర్ ఆదేశించారు. డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఏఐ బోధన తరగతులు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, కృత్రిమ మేధ ద్వారా తరగతులు నిర్వహించడంతో విద్యార్థుల అభ్యసనంలో విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడుతుందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యాసన శైలిని మెరుగుపరచడంలో సహాయ పడనుందని, విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల హాజరుశాతం కూడా పెరిగే అవకాశం ఉంటుందని, 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెరిగే ఆస్కారం ఉంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 13 ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఏఐ తరగతులను ప్రారంభమైనట్లు డీఈఓ తెలిపారు. అంతకుముందు డీఈఓ రమేష్ కుమార్ మేడిపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలను బోధించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### - శేర్పల్లి,హస్నాపూర్,భట్టుపల్లిలలో ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపనలు

భట్టుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**భూత్పూర్, మార్చి 15, ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) శనివారం భూత్పూర్ మండలం లోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. శేర్పల్లి(హెచ్), హస్నాపూర్‌లలో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. భట్టుపల్లి గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లా డుతూ గత ప్రభుత్వం గత పదేండ్లుగా భట్టుపల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ ఇల్లు, ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడీఓ ప్రభాకర్‌తో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, రాంరెడ్డి, మొల్గర వెంకటేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు. శేర్పల్లి (బి), హస్నాపూర్‌లలో జరిగిన శంకుస్థాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్‌తో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్ నాయకులు కొండయ్య, గోవర్ధన్‌గౌడ్, లక్ష్మికాంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి, బాలవర్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### దళిత విద్యార్థి సంఘాల నాయకులు

విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

**పానుగల్, మార్చి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్ను ఎత్తివేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పాఠశాలను సందర్శించి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5న ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ సంబరాల్లో కొంతమంది విద్యార్థులు తప్పుదోవ పడుతుంటే ఒకే గదిలో అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి లోపల లాక్ వేసుకోని ఉండటం గమనించినటువంటి ఉపాధ్యాయులు వారిని మందలిస్తుంటే ఇదే అదనుగా కొంత మంది విద్యార్థులు మరొక విద్యార్థి సంఘం నాయకులతో కలిసి అబాండ పాలు చేసేందుకు కుట్ర పన్నడం దుశ్చర్య అన్నారు. అదే రోజు ఎంఈఓ పిలిపించి విలేకరులను పిలిపించి ఏకధాటిగా టీచర్లకు వ్యతిరేకంగా రిపోర్ట్ రాసి కనీసం ఏం జరిగింది అని కూడా ఉపాధ్యాయుల వైపు నుండి వాళ్ళ వాదనలు వినకుండా ఏకపక్షంగా నివేదిక రాసినటువంటి తీరును ఖండించారు. తక్షణమే దీనిమీద నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను గ్రహించి వెంటనే అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిఆర్‌డిఓ రాసినటువంటి విచారణ రిపోర్టు కూడా ఏకపక్షంగానే ఉన్నదనీ దీని వెనకాల రాజకీయ కుట్ర కోణాలు కూడా ఉన్నట్లుగా ఆరోపించారు. బుద్ధి మాటలు చెప్పి క్రమశిక్షణ గాడిలో పెట్టాలని చూసినా ఉపాధ్యాయుల మీద వేటువేయడం అనేది సమాజానికి ఉపాధ్యాయ లోకానికి విద్యార్థి లోకానికి మంచి సందేశం కాదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో పీడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంధం లక్ష్మయ్య, మాది గమాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, ఎంఎస్ఎఫ్ స్వామి మాదిగ ఆది ప్రభాస్ మాదిగ, తరుణ్ మాది గవినోద్ మాదిగ, శ్రీను మాదిగ ధర్మ సమాజ పార్టీ నాయకులు అశోక్, బత్తిని రామకృష్ణ, ప్యాట లక్ష్మణ్ ప్యాట జానీ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో ఎక్కువ సిబ్బందితో పని చేస్తున్న ఏకైక సొసైటీ

### అయిజ సింగిల్ విండో డిసిసిబి చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి

**అయిజ, మార్చి 15 ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న 78 సహకార సంఘాల్లో ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకొని వారి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక సొసైటీ అయిజనే అని, రానున్న రోజుల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలది రైతుల అభ్యున్నతికి కీలక పాత్ర వహిస్తాయని డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన జోగులాంబ గద్వాల జిల్లా పిఎసిఎస్ చైర్మన్లు, కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఎసిఎస్ ల ద్వారా రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చే ఎన్నో పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను సిద్ధం చేశాయని దీనివల్ల అతి తక్కువ అంటే కేవలం అర్ధ రూపాయి వడ్డీతో దీర్ఘకాలిక రుణాలతో పాటు ట్రాక్టర్, హార్వెస్టర్, డ్రోన్స్ తదితర వ్యవసాయ మౌలిక వసతుల కొరకు డిసిసిబి ఆధ్వర్యంలో పరిమితి లేని రుణాలు ఇవ్వనట్లు ఆయన తెలిపారు. కేవలం రైతులకు పంట, దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే సంస్థలుగా సొసైటీలు ఉండరాదని, పలు వ్యాపారాలు చేస్తూ ఇటు రైతులకు అటు ప్రజలందరికీ లబ్ధి చేకూరే ఎన్నో వ్యాపారాలు చేసే అవకాశం ఒక్క ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకే ఉంటాయని, అందులో భాగమే అయిజ సొసైటీ సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించడం లాభాలు ఆర్జించడం, ఎంతోమందికి ఉపాధి కల్పించడం ఉదాహరణగా పేర్కొన్నారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన గద్వాల మైనారిటీ నాయకులు

**గద్వాల, మార్చి 15 ప్రభాతవార్త :** రాజ్యాంగ పరిరక్షణ, వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వక్ఫ్ బిల్లును నిలుపుదల చేయాలని కోరుతూ శనివారం గద్వాల ముస్లిం మైనారిటీ నాయకులు ఎంపీ మల్లు రవికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల కోత్వాల్, అతికుర్ రెహమాన్, టవర్ మక్బూల్, రహమతుల్లా, సయ్యద్ ,యునూస్ తదితరులు మెమోరండం సమర్పించారు.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం

**పెబ్బేరు, మార్చి 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్‌లో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి 10వ వార్డు కాలనీలో ఉన్న ఫైనాన్స్ ఆఫీసులో బీరువా డామేజ్ చేసాడు. అదే గల్లీలో బోల్గారి బాలకిష్టి ఇంట్లో 5 గంటల ప్రాంతంలో వచ్చి చూడగా ఇల్లు తెరుచుకొని ఉండడంతో ఆచార్య పోయారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఎంక్వయిరీ చేయడంతో దానిలో ఉన్న రెండు జాతుల కమ్మలు, ఉంగరం వంక, 5500 నగదు దోచుకెళ్లారని దీనిపై విచారణ చేస్తున్నామని హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

## ప్రతి కూలికి రూ.300 ఇవ్వాలి

### యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి: అడిషనల్ కలెక్టర్

**అయిజ, మార్చి 15 ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి పథకంలో భాగంగా నిర్వహిస్తున్న అభివృద్ధి పనులలో కూలీలకు 300 రూపాయలకు తగ్గకుండా వేతనపడేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జోలాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా శనివారం మండలం పరిధిలోని సంకాపూర్, బింగి దొడ్డి గ్రామాలలో జరుగు ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. కూలీలకు ప్రతిరోజు 300 రూపాయలు ఉపాధి వచ్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి వారికి మార్కౌట్ ఇచ్చ